# సంస్కృతంలో అనేక శృంగార కథలున్నాయి

ప్రతి జీవితంలోనూ చమత్కారమైన టీనేజీ అనుభవం ఒకటుంటుందంటాడు మా చిన్న బావ! అదేమో నాకు తెలీదుగాని, నా టీనేజీలో మటుకు ఒక చమత్కారమైన అనుభవమే వుంది. అది నా జీవితం మీదే పెద్ద ఎఫెక్ట్ యిచ్చింది. చెప్పమంటారా?

అఫ్‌కోర్స్! మీరు చెప్పమనకపోయినా నాకు చెప్పాలనే వుంది. అఫ్‌కోర్స్! చెప్తే మీకూ వినాలనే వుంది. అఫ్‌కోర్స్!......

వాల్లేవోయ్ ఇహ నీ... కోర్సు, విషయం చెప్పు అంటారా? వస్తున్నా! వస్తున్నా! ఇదేం జీవితం మీద ఎఫెక్ట్ యిచ్చిన టీనేజీ అనుభవమా? మజా కానా?

మా శృంగారపురం మావయ్యకి ఇద్దరు కూతుళ్ళు! పెద్ద దానితో మనకేమీ సంబంధం లేదు. అల్లాగని చిన్న దానితో నాకేదో అక్రమ సంబంధం వున్నదనుకోకండి. విషయం వినండి...

ఆ చిన్నదాని పేరు మధురాంతకి. ఇదే నా ప్రాణాంతకి. వయస్సులో నా కన్నా మూడేళ్లు పెద్దది. దాన్ని మొదటిసారి చూసినప్పుడు నాకు ఏడెనిమిదేళ్ళు వుంటాయి. అప్పుడు దానికి ఎందుకో నా మీద కోపం వచ్చింది. మరి నేనేం చేశానో నాకైతే గుర్తులేదుగాని ఎవ్వరూ లేకుండా ఆ గదిలోంచి, ఆ గదిలోకి వెళుతున్న నన్ను చూసి, ఎవరూ లేకుండా చూసి, గిచ్చరాని చోట గట్టిగా గిచ్చేసింది. కెవ్వున అరిచిన నా నోరు నొక్కి, ఎవరితోనన్నా చెప్తే, ఆ సారి కొరుకుతానంది. అంతే! అదున్న నాల్రోజులూ ఒకటే ప్యాంటా విప్ప లేదు నేను. పైన లాగూయే కాక, లోపల గోచీ కూడా బిగించుకు తిరిగాను.

మళ్ళీ ఏడెనిమిదేళ్ళకి కాబోలు మా మావయ్య పెద్ద కూతురి పెళ్ళిలో చూశాను దాన్ని. నన్ను చూడగానే గుర్తుపట్టేసింది.

ఎందుకు పట్టదూ? ఎనిమిదేళ్ళ వయస్సుకీ, పదిహేనేళ్ళ వయస్సుకీ పెద్ద మార్పేం వచ్చి చస్తుంది కనక మగ వెధవల్లో?

నేను ఇంటర్ సెకండ్ ఇయర్! అది డిగ్రీ ఫైనల్ ఇయర్! వాటికి తగ్గట్టే - నా షేపులు సెకండ్ స్టేజ్‌లో వున్నాయి. దాని షేపులన్నీ ఫైనల్ స్టేజ్‌లో వున్నాయి.

నన్ను చూడంగానే హుషారుగా "ఏరోయ్ బావా!" అంటూ షేక్ హ్యాండ్‌తో ఊపేసింది. తర్వాత నన్ను ఒంటరిగా పట్టుకుని "ఒరేయ్ బావా! పెళ్ళికొడుకు పెద్దన్నయ్య కాస్త హడావుడి రాయుడల్లే వున్నాడు. విడిదిలో కాఫీ, టిఫిన్ జాగ్రత్తగా చూసుకో! తేడా వచ్చిందో, కొరకరాని చోట కొరికేస్తాను. టేక్ కేర్!" అని నవ్వుకుంటూ వెళ్ళిపోయింది. మతిపోయిన నాకు భయం వెయ్యలేదుగాని, కొరికితే బాగుండు ననిపించింది. ఎందుకనిపించదూ? గాత్రం (కంఠం) మారుతున్న వయస్సు నాది! గాత్రం (శరీరం) మనోహరంగా వున్న వయస్సు దానిది. ఆత్రంగానే వుంటుంది మరి!

పెళ్ళివారు వెళ్ళాక, హడావుడి తగ్గాక, డాబా మీదికెళ్ళి, జామ చెట్టు నీడలో పడుకున్నాను. కాస్త కునుకు పట్టబోతుంటే, ఎవరో తట్టినట్టయింది. చూస్తే, "ఏరా బావా! రెండ్రోజులకే పడిపోయావా?" అంటూ మధురాంతకి.

"లేపటానికి నువ్వున్నావుగా?" అంటూ కూర్చున్నాను నేను.

"ఏమీ తోచడం లేదోయ్! ఓ ముడి వేస్తాను. విప్పుతావా?" అంది.

"నాకు ముడి వెయ్యడమే ఇష్టం" అన్నాను పెళ్ళి తంతు బాగా చూసిన నేను. "పెద్దలొప్పుకోర్లేగాని, విప్పు వాలు" అంది తను.




సీరియల్ నవలా సంద్రంలో సరికొత్త కెరటం

## వాటికి తీసిపోని 'సంస్కృతం' కథ

"వెయ్యడానికే ఒప్పుకోనివాళ్ళు విప్పితే తంతారు" అన్నాను సాహిత్యంతో కాస్త పరిచయం వున్న నేను.

"అబ్బో! ఏమోననుకున్నాను. గడుసుదేలావు? ముందు ఓ కథ చెప్తాను. చేతనైతే విప్పవోయ్ మాద్దాం" అంది మూతి తిప్పుతూ.

నేనూ, దీర్ఘంగా దాని కళ్ళల్లోకే చూస్తూ ప్లాస్టరింగ్ వెయ్యని పిట్టగోడకి జేరగిలబడి, "చెప్పు" అన్నాను.

తెల్లముక్కల నీలం పరికిణీ! అదే రంగు జాకెట్టు! నీలం ముక్కల తెల్లవోణీ! అదే రంగు జడ రిబ్బన్లు!! చిక్కు కథ మొదలెట్టింది మధురాంతకి.

"—— మొన్న పెళ్ళికి ఫ్రూట్ జాం తెచ్చాం గదా! జాం ఖాళీచేసి డబ్బా మూత పెట్టాను. పొరపాట్న లోపల మూడు బొద్దింకలు ఇరుక్కుపోయాయి. ఒకటి ఆడ బొద్దింక! రెండు మగ బొద్దింకలు! బయటికి ఎలా వెళ్ళాలో తోచని ఆడ బొద్దింక పాపం గిలగిలా లాడుతుంటే — బుద్దింక ఏ మాత్రం నిలవని. ఒక మగ బొద్దింక దాని దగ్గర చేరింది.

"నా వెంట వస్తే నే దారి చూపిస్తాను" అంది. ఆడ బొద్దింక వెంటనే "పదపద" అంటుంటే, "ఈ రాత్రికి నాతో పడుకుంటే, రేపు ప్రొద్దున్న చూపిస్తా" అని కండిషన్ పెట్టింది మళ్ళీ ఆ మగ బొద్దింక! ఏం చేస్తుంది? తప్పనిసరై ఒప్పుకుంది ఆడ బొద్దింక! కాని మర్నాడు దారి చూపించడం ఆ మగ బొద్దింక వల్లకాలేదు. డబ్బాకి ఎక్కడా పెద్ద చిల్లు లేదు. బొద్దింకలు తంతే వచ్చే మూత కాదు. ఏం చూపిస్తుంది దాని బొంద!

"మర్నాడు రెండో మగ బొద్దింక ట్రయల్ పార్టీ మొదలెట్టింది. అదీ ఇలాగే కండిషన్ పెట్టింది. 'ఈ రాత్రికి నాతో పడుకుంటే రేపు ప్రొద్దున్న చూపిస్తా' అంది. నిస్సహాయురాలైన ఆడ బొద్దింక ఆఖరి ప్రయత్నంగా ఒప్పుకుంది.

తెల్లవారాక, ఆశ్చర్యంగా బయటికి పోయే దారి చూపించింది రెండో మగ బొద్దింక!" అని ఊరుకుంది మధురాంతకి.

మనసులో థ్రిల్లయిపోతూ, గుడ్లప్పగించి వింటున్న నన్ను "ఎలా అని అడగవేం?" అంది తొడమీద గిచ్చుతూ.

అప్రయత్నంగా, "ఎలా?" అన్నాను నేను.

"ఈ రాత్రికి నాతో పడుకో! రేపు ప్రొద్దున్న చూపిస్తా" అని కిలకిలా నవ్వుతూ క్రిందికెళ్ళిపోయింది ఆ ప్రాణాంతకి.

ఆ తర్వాత ఎనిమిదేళ్ళకి, ఇంకా పెళ్ళి కాకుండా వుండిపోయిన మధురాంతకికి — పెద్దలందరూ లబలబలాడుతున్నా వినకుండా గబగబా మూడు ముళ్ళూ వేసి, ఒంటరిగా గదిలో ముడి విప్పుతూ, "ఈ రాత్రికి నీతో పడుకుంటాను, బయటకెళ్ళే దారి చూపిస్తావా?" అని అడిగాను. "ఊహూ! లోపలికెళ్ళే దారి చూపిస్తాను" అని నన్ను తన గుండెల కత్తుకుంది.

డాబాగది కిటికీలోంచి లోపలికి తొంగి చూస్తున్న జామ పువ్వు "యూ ఫూల్!" అని నవ్వింది.

ఇప్పుడు మాకు ఎనిమిదేళ్ళ కవల పిల్లలు! ●

## జామ్ ఫ్రూట్

-విశ్వనాథ పావని శాస్త్రి



మల్లాది వెంకట కృష్ణమూర్తి
కొత్త సీరియల్!